GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
బుధవారం 30-09-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి.

- జిల్లా కలెక్టర్ అంకిత్
- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ
- సన్న రకం ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్.
- ధాన్యం నిల్వకు ముందస్తు ఏర్పాట్లు.
- ప్రతి గింజ తడవకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి.



2లో

## కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో డీఐజీ ఆకస్మిక తనిఖీ

- రికార్డులు, సీసీటీఎన్ఎస్ నమోదు ప్రక్రియపై ఆరా
- ప్రజల ఫిర్యాదులపై మర్యాదగా స్పందించాలి
- బాధితులకు మెరుగైన సేవలు అందించాలి
- రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలి : డీఐజీ



2లో

## లెక్కలు అడిగితే దాడికి యత్నమా?

### కొండూరు గ్రామపంచాయతీలో నిధుల వ్యవహారంపై రగడ




- గ్రామ సర్పంచ్ సీతారాం నాయక్ పై తీవ్ర ఆరోపణలు.
- 'పీకుతవా' అంటూ దురుసు ప్రవర్తనపై గ్రామస్తుల ఆగ్రహం.



**పంచాయతీ నిధులపై లెక్కలు చెప్పాల్సింది పోయి బెదిరింపులేంటీ?**



- అసలు నిధులు ఎక్కడ ఖర్చయ్యాయి?.. పనులు ఎక్కడ జరిగాయి?
- బిల్లులు ఎవరి పేర్లతో చెల్లించారు?.. అధికారుల విచారణ ఎప్పుడు?

7లో

## అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల చేనేత సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం మహాసభ జరిగింది. సంఘం అధ్యక్షులు గంజి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభకు పాలకవర్గంతో పాటు సంఘం సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గంజి సుధాకర్ మాట్లాడుతూ.. అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు మిరియాల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చెరుపల్లి శ్రీనివాసులు, డైరెక్టర్లు మిరియాల ప్రకాష్, వడ్డేపల్లి రాములు, మిరియాల నరేందర్, గంజి దేవకమ్మ, సభ్యులు గంజి కనకయ్య, తడక మురళీధర్, గుజ్జరి యాదగిరి, చెరుపల్లి గోవర్ధన్, నేరడ చేనేత సహకార సంఘం అధ్యక్షులు కందగట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలి

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 29:** వానాకాలం ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ.డి.ఓ.సి. సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వానాకాలం ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలు, వ్యవసాయ, సహకార, డీఆర్‌డీఏ, తూనికలు--కొలతలు, రవాణా, మార్కెటింగ్ శాఖల అధికారులు, రైస్ మిల్లర్లు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వానాకాలం సీజన్‌లో సుమారు 1,28,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 1,24,119 మెట్రిక్ టన్నుల సన్న రకం, 3,881 మెట్రిక్ టన్నుల దొడ్డ రకం ధాన్యం ఉంటుందని తెలిపారు. ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 190 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అవసరాన్ని బట్టి అదనపు కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రైతులు పండించిన ధాన్యానికి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాకు రూ.2,461, సాధారణ గ్రేడ్ ధాన్యానికి రూ.2,441 మద్దతు ధరగా నిర్ణయించబడిందని తెలిపారు. సన్న రకం ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాకు రూ.500 బోనస్ అందజేయనున్నట్లు తెలిపారు. రైతులకు చెల్లింపులు సకాలంలో జరిగేలా అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. రైతులకు ధాన్యం విక్రయ ప్రక్రియ, మద్దతు ధర, నాణ్యతా ప్రమాణాలు, సన్న రకం ధాన్యానికి లభించే బోనస్‌పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలకు తప్పనిసరిగా ట్యాగ్, కొనుగోలు కేంద్రం నంబర్ వేయాలని, కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను త్వరితగతిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం నిల్వకు అవసరమైన గోడౌన్లు, ఫంక్షన్ హాళ్లు, ఇతర అనువైన భవనాలను ముందుగానే గుర్తించి సిద్ధంగా ఉంచాలని సూచించారు. వర్షాల కారణంగా ఏ ఒక్క ధాన్యం గింజ కూడా తడవకుండా టార్పాలిన్లు, ఇతర రక్షణ ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్లను వారి పరిధిలోని ధాన్యం నిల్వ సామర్థ్యం, అంచనా ధాన్యం పరిమాణం, అందుబాటులో ఉన్న నిల్వ సౌకర్యాలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అయితే కొంతమంది అధికారులు అడిగిన వివరాలపై సరైన సమాధానాలు ఇవ్వకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ పరిధిలోని ధాన్యం నిల్వ సామర్థ్యం, అంచనా ధాన్యం పరిమాణం వంటి కీలక అంశాలపై అధికారులకు పూర్తి అవగాహన లేకపోవడం ఏమాత్రం సమంజసం కాదని అన్నారు. విధులకు సంబంధించిన ప్రాథమిక వివరాలపై స్పష్టత లేకుండా పనిచేయడం సరికాదని, ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అక్టోబర్ 1వ తేదీ నాటికి అన్ని కొనుగోలు కేంద్రాలను తప్పనిసరిగా ప్రారంభించేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తూకపు బాట్లను ముందుగానే తనిఖీ చేసి సీల్స్ వేయాలని తూనికలు--కొలతల శాఖ అధికారులకు సూచించారు. వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

# కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌లో డీఐజీ ఆకస్మిక తనిఖీ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పోలీస్‌స్టేషన్‌ను కాళేశ్వరం జోన్-× డీఐజీ అంబర్ కిషోర్ ఝా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీఐజీ.. విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది పనితీరును సమీక్షించారు. స్టేషన్‌కు సంబంధించిన వివిధ రికార్డులను పరిశీలించి నిర్వహణ తీరును తెలుసుకున్నారు. ఎస్ఐ, స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో డీఐజీ మాట్లాడారు. ఆన్‌లైన్‌లో కేసులు, వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియపై ఆరా తీశారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు, ఆయా గ్రామాల పరిస్థితి, శాంతిభద్రతల అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని డీఐజీ సూచించారు. బాధితులు, ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం పెరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్‌షీటర్లలో ఉన్న వ్యక్తుల ఇళ్లను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని డీఐజీ ఆదేశించారు. వారి కదలికలు, కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల భద్రతకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కాళేశ్వరం పోలీస్‌స్టేషన్ రాష్ట్ర సరిహద్దులో ఉండటంతో సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని డీఐజీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు.

# ‘ది ప్యారడైజ్’లో గిరిజనుల గుండె ఘోష

**కేసీఆర్‌ను పోలిన శంకరన్న పాత్ర.. డైలాగ్‌పై జర్పుల దశరథ్ నాయక్ ప్రశంసలు**




**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(కడ్తాల్):** నాని కథానాయకుడిగా నటించిన ‘ది ప్యారడైజ్’ చిత్రాన్ని కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గిరిజన తెగల ఆత్మగౌరవం, హక్కుల పోరాట నేపథ్యంతో తెరకెక్కిన ఈ చిత్రం అణగారిన వర్గాల గుండె ఘోషను ప్రతిబింబించిందని కొనియాడారు. చిత్రంలో 1980ల నాటి రాజకీయ పరిస్థితులను ప్రతిబింబిస్తూ, నాటి యువ నాయకుడు కేసీఆర్‌ను పోలిన ‘ఎమ్మెల్యే శంకరన్న’ పాత్రను తీర్చిదిద్దిన విధానం ఆకట్టుకుందని అన్నారు. గిరిజనుల గుర్తింపు కోసం శంకరన్న పాత్ర పలికిన “సావు నోట్లో తలకాయ పెట్టేసినాసరే.. మీకు గుర్తింపు తీసుకొస్తా” అనే సంభాషణ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుందని పేర్కొన్నారు. ముగింపు సన్నివేశాల్లో గిరిజనుల సమస్యలకు పరిష్కారం, అధికారిక గుర్తింపు కోసం నాటి ముఖ్యమంత్రి సీనియర్ ఎన్టీఆర్ రూపాన్ని చూపించడం చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాటాన్ని యువతకు పరిచయం చేసేలా చిత్రం ఉందని, గిరిజన హక్కుల కోసం పోరాడే ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని వీక్షించాలని దశరథ్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కడారి రామకృష్ణ, మాజీ డైరెక్టర్ లయక్ అలీ, మంగళపల్లి నరసింహ, మాజీ ఉప సర్పంచ్ పాండు నాయక్, సంతోష్ కుమార్, భిక్య నాయక్, జగన్, లక్ష్మణ్, మహేష్, మల్లేష్, వినయ్ కుమార్, శ్రీను తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరంగల్ ఎయిర్ పోర్ట్ కి పాపన్న గౌడ్ పేరు పెట్టాలి

ఉయ్యాల ప్రశాంత్ గౌడ్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఎల్లికట్టే గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు ఉయ్యాల ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ వరంగల్ ఎయిర్పోర్ట్ కి తెలంగాణ యుద్ధ వీరుడు బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు

# నారాయణ పాఠశాలలో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

**క్రైమ్ మిర్రర్ శంకర్‌పల్లి:** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలోని నారాయణ పాఠశాలలో ‘కిడ్స్ ఈజ్ ఛాయిస్’ సెగ్మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ విద్యాభ్యాసంలో నేర్చుకున్న అంశాల ఆధారంగా స్వయంగా రూపొందించిన విజ్ఞానపూరిత ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రాజెక్టుల పనితీరు, వాటి ఉపయోగాలు, వాటి వెనుక ఉన్న శాస్త్రీయ అంశాలను విద్యార్థులు తల్లిదండ్రులకు స్వయంగా వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నతనంలోనే విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి, విషయ పరిజ్ఞానాన్ని వెలికితీసే విధంగా ఈ ప్రదర్శనలు సాగాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా తమ ప్రాజెక్టులను వివరించడంతో తల్లిదండ్రులు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీఎం గోపాల్ రెడ్డి, బీజీఎం కుమార్, ఆర్ఎన్‌డీఎస్ అనిల్, స్వాతి పాల్గొన్నారు. అలాగే కోఆర్డినేటర్ కనకరాజు, గుప్త, అప్రిన్, ప్రిన్సిపాల్ దివ్య, వైస్ ప్రిన్సిపాల్ మైత్రి, భువన, భాగ్యలక్ష్మి, బీఎస్లు శ్రీకాంత్, కార్తీక్, ఏఓ రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రుల ముందుకు తీసుకువచ్చేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులు తెలిపారు.





## నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి అండగా సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి

**అసంపూర్తిగా నిలిచిన ఇంటి నిర్మాణానికి సిమెంట్ అందజేత**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామపంచాయతీ పరిధికి చెందిన మల్లె మొగ్గల శ్రీను నిరుపేద కుటుంబానికి చెందిన వారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా వారు నిర్మించుకుంటున్న ఇంటి నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా లింగరావుపల్లి గ్రామ సర్పంచ్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి వెళ్లింది. విషయం తెలుసుకున్న సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి గారు వెంటనే స్పందించి, నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఇంటి నిర్మాణం పూర్తిచేసుకునేందుకు అవసరమైన సిమెంట్‌ను అందజేశారు. దీంతో అసంపూర్తిగా నిలిచిపోయిన తమ ఇంటి నిర్మాణాన్ని తిరిగి కొనసాగించేందుకు కుటుంబ సభ్యులకు భరోసా లభించింది. ఈ సందర్భంగా సహాయం అందించిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి గారికి మల్లె మొగ్గల శ్రీను కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబానికి సకాలంలో స్పందించి సహాయం అందించడం పట్ల గ్రామస్తులు కూడా అభినందనలు వ్యక్తం చేశారు.

## బ్యూటిషన్ షన్నును అభినందించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి.

**నిరుద్యోగ మహిళలకు బ్యూటిషన్ రంగం**
**ఒక వరం లాంటిది ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి.**

**కోదాడ, సెప్టెంబర్ 29 (క్రైమ్ మిర్రర్):** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో షన్ను బ్యూటీ పార్లర్ ఆధ్వర్యంలో బ్యూటీ సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బ్యూటిషన్ రంగంలో ముందుకు వెళుతున్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఏఐ డిజిటల్ రావడంతో ఎంతోమంది మహిళలు నిరుద్యోగులుగా మారుతున్నారని అలాంటి వారు బాధ పడకుండా ఈ బ్యూటిషన్ రంగం ఒక వారం లాంటిది అన్నారు. రెండు రాష్ట్రాల నుంచి వచ్చిన మహిళలకు సన్మానం చేసి అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన బ్యూటిషన్ షన్నును కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అభినందించారు. భవిష్యత్తులో మహిళల కోసం బ్యూటిషన్ రంగం అభివృద్ధికి దోహద పడేలా ఒక ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు హరి, రమా,రామ్ చరణ్, మేకప్ ఆర్గనైజేషన్ షన్ను, మేకప్ సపోర్టింగ్ టీం కళ్యాణి, రమ్యశ్రీ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీలోకి బీసుల నిర్మల..!!

- కిష్టారావుపేటకు చెందిన మహిళా నాయకురాలికి పార్టీ కండువా
- చల్లా నారాయణ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిక
- మహాదేవపూర్‌లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం: రాంశెట్టి మనోజ్

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండలంలో బీజేపీకి మరో చేరిక చోటుచేసుకుంది. మండలంలోని కిష్టారావుపేట గ్రామానికి చెందిన బీసుల నిర్మల బీజేపీలో చేరారు. మండల పార్టీ అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా నారాయణ రెడ్డి ఆమెకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతాలు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీసుల నిర్మల పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు బీజేపీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహాదేవపూర్



మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సాయి, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన

**భక్తులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి**

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 29:** అంగారక సంకష్టహర చతుర్థిని పురస్కరించుకుని రేజింతల్‌లోని సిద్ధి వినాయక ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ ఆలయాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలు, భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, క్యూలైన్ల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించిన ఎస్పీ అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భక్తులు పోలీసులకు సహకరించి ప్రశాంత వాతావరణంలో స్వామివారిని



దర్శించుకునేలా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, రూరల్ ఇన్‌స్పెక్టర్ హనుమంతు, ఎస్ఐలు సుజిత్, క్రాంతి పాటిల్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో జాతీయ స్థాయి సర్వేయింగ్ పోటీలు ప్రారంభం

**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 29:** బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విష్ణు జాతీయ స్థాయి సర్వేయింగ్ పోటీ--2026 మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన 27 ఇంజినీరింగ్ కళాశాలల నుంచి 56 విద్యార్థి బృందాలు పాల్గొంటున్నాయి. తెలంగాణ నుంచి ఐఐటీ హైదరాబాద్, సీబీఐటీ, వీఎన్ఆర్ తదితర 15 కళాశాలలు, కర్ణాటక నుంచి నాలుగు, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎనిమిది కళాశాలలు పోటీల్లో పాల్గొంటున్నాయి. సర్వేయింగ్, ఫీల్డ్ మెజర్‌మెంట్స్, ఆధునిక సర్వేయింగ్ పద్ధతుల్లో విద్యార్థుల సాంకేతిక, ప్రాక్టికల్ నైపుణ్యాలను పరీక్షించేలా పోటీలను నిర్వహిస్తున్నారు. ముఖ్య అతిథి జాకబ్స్ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గ్లోబల్ సొల్యూషన్స్ డైరెక్టర్--హైవేస్ వెంకటేశ్వరరావు బలుసు మాట్లాడుతూ.. సర్వేయింగ్‌లో ఖచ్చితత్వం, నమ్మకం, బాధ్యత ఎంతో కీలకమన్నారు. విద్యార్థులు ప్రాథమిక సర్వేయింగ్ సూత్రాలపై పట్టు సాధించాలని సూచించారు. ఎన్‌హెచ్ఏఐ గజ్వేల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై. మాధవి మాట్లాడుతూ.. సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎన్‌హెచ్ఏఐలో అందుబాటులో ఉన్న ఇంటర్న్‌షిప్ అవకాశాలను వివరించారు. విద్యార్థులు సర్వేయింగ్ పరికరాలు, ఆధునిక సాంకేతికతలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ.. కోర్ ఇంజినీరింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్, హ్యాండ్స్‌ఆన్ అనుభవం కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దుబే విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విష్ణు జాతీయ స్థాయి సర్వేయింగ్--2026 ఆర్గనైజింగ్ చైర్ డా. ఎస్. కృష్ణారావు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. విజేతలకు లక్ష రూపాయల ప్రైజ్ మనీతో పాటు ప్రశంసా పత్రాలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వివిధ విభాగాల అధిపతులు, డీన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



# తలకొండపల్లిలో ఘనంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు -2026

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి):** తలకొండపల్లి మండల కేంద్రంలో లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం--2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు తల్లిదండ్రులతో సమానమని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా విద్యార్థులకు మార్గనిర్దేశం చేసేది ఉపాధ్యాయులేనని, విద్యార్థులు తమ సమస్యలను ఉపాధ్యాయులతో పంచుకుని పరిష్కార మార్గాలను పొందుతారని అన్నారు. ఉపాధ్యాయులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా నిస్వార్థంగా పనిచేసి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాలని సూచించారు. తమ వద్ద విద్యను అభ్యసించే విద్యార్థులు తమకంటే ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రతి ఉపాధ్యాయుడు కోరుకుంటారని అన్నారు. తరగతి గదిలో విద్యార్థుల మధ్య ఎలాంటి తారతమ్యాలు లేకుండా అందరినీ సమానంగా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వాలు విద్యారంగానికి ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నాయని, విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్య ద్వారానే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో వందకు పైగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పాఠశాలల్లో కుల, మతాలకు అతీతంగా విద్యార్థులందరూ ఒకే వాతావరణంలో విద్యను అభ్యసించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం కృత్రిమ మేధస్సు యుగంలో ఉపాధ్యాయులు కూడా తమ బోధనా పద్ధతులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు కొత్త బోధనా విధానాలను అవలంబించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ ఆంగ్ల మాధ్యమ విద్యతో పాటు అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రభుత్వ




పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కూడా ఆంగ్ల మాధ్యమంలో బోధించే విధంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే అన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణ, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులపైనా ఉందన్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థులను మందలించినందుకు ఉపాధ్యాయులపై, పాఠశాలలపై తల్లిదండ్రులు ఆగ్రహంతో దాడులకు పాల్పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని, ఇలాంటి చర్యలకు తల్లిదండ్రులు పాల్పడవద్దని హితవు పలికారు. ప్రస్తుతం పాఠశాల స్థాయి విద్యార్థులు సైతం మత్తు పదార్థాల ప్రభావానికి గురవుతున్న పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి సారించి, వారిని చెడు అలవాట్లకు దూరంగా ఉంచేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులతో పాటు పలువురు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చూపునకు భరోసా.. లయన్స్ క్లబ్ ఉచిత కంటి వైద్య శిబిరం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** విద్యార్థుల్లో చిన్న వయసులోనే పెరుగుతున్న కంటి సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరాన్ని 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము, లయన్స్ క్లబ్ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పాపిశెట్టి రాము మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీలను ఎక్కువసేపు చూడకుండా కళ్ల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. దృష్టిలోపం ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థులు తల్లిదండ్రులకు చెప్పుకోలేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమస్యలను ముందుగానే గుర్తించేందుకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కళ్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, కంటి సమస్యలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కళ్ల ఆరోగ్యం బాగుంటేనే ప్రపంచాన్ని సంపూర్ణంగా చూడగలుగుతామని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో భాగంగా భవిష్యత్తులో మరిన్ని పాఠశాలల్లో ఇలాంటి ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తామని క్లబ్ పీఆర్వో పాషా తెలిపారు. విద్యార్థులకు అవసరమైన అద్దాలను కూడా ఉచితంగా అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 180 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా, 15 మందికి కళ్లద్దాలు అవసరమని కంటి వైద్యులు ఎం. చంద్రశేఖర్ గుర్తించారు. అవసరమైన విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మధుకర్, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు, పీఆర్వో పాషా తదితరులు పాల్గొన్నారు.







# పెద్దకాపర్తిలో హ్యాపీనెస్ కోర్స్ ప్రారంభం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు హ్యాపీనెస్ కోర్స్‌ను ప్రారంభించారు. యోగ, ధ్యానం ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం పెంపొందుతాయని ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ నల్గొండ జిల్లా కోఆర్డినేటర్, టీచర్ పల్లపు బుద్ధుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పెద్దకాపర్తి సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం ప్రారంభించారు. విద్యార్థులకు యోగ, ధ్యానం, పద్మ సాధనలు, త్రీ స్టేజ్ ప్రాణాయామం, సూర్య నమస్కారాలు, భస్త్రిక తదితర సాధనలు చేయించారు.పల్లపు బుద్ధుడు మాట్లాడుతూ ప్రతిరోజూ కనీసం పది నిమిషాలు ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, సానుకూల శక్తి లభిస్తాయని తెలిపారు. ప్రతి విద్యార్థి యోగ, ధ్యానాన్ని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ధర్మపురి తార, ట్యూటర్ బాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ వార్షిక తనిఖీ

**రికార్డులు, కేసు ఫైళ్లను పరిశీలించిన డీఎస్పీ వెంకట్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** వార్షిక తనిఖీల్లో భాగంగా కల్వకుర్తి డీఎస్పీ శ్రీ వెంకట్ రెడ్డి మంగళవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, కేసులకు సంబంధించిన ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు, కేసుల దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తీరును పరిశీలించిన డీఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. కేసుల దర్యాప్తులో నిబంధనలను పాటిస్తూ, పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎస్పీ వెంకట్ రెడ్డి సూచించారు. ఈ తనిఖీలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్లమ్మ పండగకు హాజరైన : దైదరవీందర్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం ఆరెగూడెం గ్రామం నాగంపల్లిశ్యామ్ సర్పంచ్ ఇంట్లో నిర్వహించిన పండుగ కార్యక్రమంలో పాల్గొని ఎల్లమ్మతల్లి నిదర్శించుకున్న దైదరవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గార్ల పాటి రవీందర్ రెడ్డి డి సి ఎం ఎస్ చైర్మన్ బోళ్లవెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగంపల్లి కిషోర్,శ్రీనివాస్ రెడ్డి, జగిని బిక్షం రెడ్డి ,జంపాలవెంకన్న, శీను తదితరులు పాల్గొన్నారు

# అసిస్టెంట్ ప్రొఫెసర్ పలగాటి అనూషకు పీహెచ్‌డీ డాక్టరేట్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నం గురు నానక్ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పలగాటి అనూష, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో తన పీహెచ్‌డీ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి అన్నా యూనివర్సిటీ, తమిళనాడు నుంచి డాక్టరేట్‌ను పొందారు. ఏఐ ఆధారిత వేవ్‌గైడ్ మెథడాలజీ ఫర్ ఫేజ్ చేంజ్ ప్లాస్మోనిక్ స్విచెస్ ఇన్ ఫోటోనిక్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్” అనే అంశంపై ఆమె పరిశోధన నిర్వహించారు. 2022 జూలై సెషన్‌లో పీహెచ్‌డీకి నమోదు చేసుకున్న అనూష, ప్రొఫెసర్ కె. శ్రీహరి మార్గదర్శకత్వంలో సి ఎస్ సి రంగంలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. 2026 సెప్టెంబర్ 28న ఆమె పీహెచ్‌డీ పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్‌ను సాధించారు. పలగాటి అనూష డాక్టరేట్ సాధించిన సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, సహచరులు మరియు శ్రేయోభిలాషులు ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఆమె భవిష్యత్తులో పరిశోధనా రంగంలో మరిన్ని విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# స్నేహితుల సహాయంతో స్వీట్ బండి వ్యాపారం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** 2002-2003 టెన్త్ క్లాస్ మిత్ర బృందం సహకారంతో... సుమారు 35వేల రూపాయలతో స్వీట్స్ అండ్ మిక్సర్ బండి వ్యాపారం చదువుకున్న రోజుల్లో కలిసి తిరిగిన నాటి బాల్య మిత్రులు, నేడు 20 ఏళ్ల తర్వాత కూడా అదే ప్రేమ, అదే ఆప్యాయతతో ఒకరికొకరు అండగా నిలబడుతున్నామని నిరూపించిన అద్భుత ఘట్టం ఇది.మా ప్రియమైన మిత్రుడికి(బత్తుల శ్రీకాంత్) జీవనోపాధి కోసం, చిన్నపాటి స్వయం ఉపాధి కల్పించాలనే గొప్ప సంకల్పంతో, మా 2002-2003 టెన్త్ క్లాస్ మిత్ర బృందం అందరం కలిసి హార్దికంగా సహాయం చేస్తూ స్వీట్ బండి వ్యాపారాన్ని ప్రారంభించడం జరిగింది. ఇది కేవలం ఒక బండి కాదు... ఇది మా స్నేహానికి గుర్తు, మా ఐక్యతకు చిహ్నం, ఒక మిత్రుడి జీవితంలో వెలుగులు నింపే చిరు ప్రయత్నం కష్ట కాలంలో ఆదుకున్న మిత్రుడే నిజమైన మిత్రుడు. మా మిత్రుడి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని, ఆర్థికంగా నిలదొక్కుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు నీలకంఠం లింగస్వామి సాగర్ల నాగరాజు గుండెపురి లింగస్వామి చేకూరి గణేష్ గుత్తా కుశల్ కుమార్ రెడ్డి ఎడ్ల రాములు ఏర్పుల పరమేష్ గుండెపురి శేఖర్ గుండెపూరి కృష్ణ మరియు సహకరించిన మిత్రులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది



# అధికారంలో రైతు-కూలీల భాగస్వామే మార్పుకుమూలం

**ఏఐకెయంయస్ జాతీయ మహాసభల్లో సామాజిక శాస్త్రవేత్త ప్రొ.మనోరంజన్ మహంతి**




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** అధికారంలో రైతు-కూలీల భాగస్వామ్యం పొందిన రోజే రైతు-కూలీల విముక్తికి అర్థం ఉంటుందని ,ఆదిశగా ఏఐకెయంయస్ తన వ్యూహాన్ని రూపొందించుకోవాలని డిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్, సామాజిక శాస్త్ర వేత్త ప్రొ.మనోరంజన్ మహంతి ఉద్బోధించారు. మంగళవారం స్థానిక వైరా రోడ్డులోని పియస్ఆర్ పంక్షన్ హాలు(అజ్మీర్ సింగ్ హాలు)లో అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ నాల్గవ జాతీయ మహాసభలలో ప్రారంభిస్తూ ఆయన ప్రారంభ ఉపన్యాసం చేశారు. దేశంలోఆహారంతోసహా అనేక ఉత్పత్తి ప్రదాతలైన రైతులు,కూలీలు, కార్మికుల అవసరాలు, హక్కుల పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అశ్రద్ద చూపుతున్నాయని అన్నారు.వారిలో గ్రామీణ ప్రాంతాల్లో నివశిస్తున్న మెజారిటీ ప్రజలైన రైతు కూలీలు మరింత వివక్షత,అణచివేత కు గురి అవుతున్నారు.వారిలోదళితులు, గిరిజనులు మహిళలు, పిల్లలు మరింత ఆకలి పేదరికం పోషకాహారం లోపం సామాజిక అణచివేత, కనీస సౌకర్యాలు కొరతతో పేదరికం లో జీవిస్తున్నారని అన్నారు.కేవలం రైతు-కూలీల సమస్యలు, హక్కుల కోసమే కాకుండా అధికారాన్ని సాధించడమే అంతిమ పరిష్కారం అవుతుందని సూచించారు.అదికారం సాదించడం అంటే కేవలం నిర్ణయాలు తీసుకునే నిర్మాణాల్లో ప్రాతినిధ్యం మాత్రమేకాదు. ఉత్పాదక ఆస్తులు పొందకలిగి ఉండడం, సామాజిక, ఆర్థిక, రాజకీయ లక్ష్యాలను సాధించడానికి సంఘటిత మయ్యే సామర్థ్యం కలిగి ఉండాలని అన్నారు. ఆదివాసీ ప్రాంతంలో జల్,జంగీల్,జమీన్ హక్కులను కాపాడాలని అంటే గిరిజన ప్రాంతాల్లో కార్పోరేట్ దోపిడీ కి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రస్థుతం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం భూమి, నదులు,గనులు,అడవులు ఆత్మనిర్భర్ భారత్ పేరుతో కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేస్తుందని దుయ్య బట్టారు.రైతులు ప్రభుత్వాలు భావిస్తున్నట్లు లబ్దిదారులు కాదు హక్కు దారులని ఆయన అన్నారు.నరేంద్రమోడీ పాసీస్ట్ ప్రభుత్వం మెడలు వంచిన పంజాబ్ రైతు ఉద్యమం, కాక్రోచ్ యువత జంతర్ మంతర్ పోరాటంను ఆయన ప్రశంసించారు.వికశిత్ భారత్ వ్యతిరేకి భారత దేశం వ్యతిరేకి ఎంత మాత్రం కాదని అన్నారు. పాలకులు చెబుతున్నట్లు 7.8 శాతం పెరుగుదల రేటులో రైతుకూలీల స్థానం ఎక్కడని ప్రశ్నించారు. బిజెపి , ఆర్యస్యస్ వందేళ్ళు గా కల్చరల్ అంటే హిందూ భావజాలం వ్యాప్తి, సాంస్కృతిక మార్పు, సరస్వతి విద్యాలయాలు ద్వారా, ఆర్యస్యస్ శాఖల వ్యాప్తి ద్వారా అధికారం చేపట్టారని, స్థిరీకరణ ప్రయత్నం చేస్తున్నారని, ఆభావజాలాన్ని ఓడించాలంటే వివిధ వర్గాలుగా చీలి ఉన్న శ్రామిక వర్గాలు పునాది నుండి అబివృద్ధి , ఐక్యం కావాలని అన్నారు. ఏఐకెయంయస్ సాంప్రదాయిక సంస్థాగత రూపాలు, పోరాటాలతో పాటు శ్రామిక అధికారం కోసం మూడు కోణాల్లో పోరాడాలని పిలుపు నిచ్చారు. నాణ్యమైన విద్యా, వైద్యం, ఉపాధి, సుస్థిర అభివృద్ధి కోసం దిగువ స్థాయి పంచాయతీ రాజ్ సంస్థలనుండి అంచెలంచెలుగా అధికారం కోసం పోరాడాలని అన్నారు. కార్పోరేట్ సంస్థలు, సామ్రాజ్య వాదం తదితర శ్రేణులను ఎదిరించడానికి ప్రాధమిక స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు కలిసివచ్చే స్వపక్షియ శక్తులతో ఐక్య కార్యాచరణ అవసరం అన్నారు. శ్రామిక ప్రజలు అనైక్యత ను పాలకపక్షం తమ ప్రయోజనాల కు వాడుకుంటుంది.సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ,పరస్పరత,సుస్థిరత,సూత్రాలపై ఆదారపడిన సమాజం నిర్మాణం లక్ష్యంగా ఏఐకేయంయస్ తీర్మాణాలు ఉండాలని ఆశించారు.దేశవ్యాప్తంగా రైతు-కూలీలను ఐక్యపరచి నాయకత్వం వహించే దిశగా ఈ ఏఐకేయంయస్ మహాసభల నిర్ణయాలు ఉండాలని ఆకాంక్షించారు. సభకు ఏఐకెయంయస్ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకటరామయ్య అధ్యక్షత వహించారు. తొలుత ఆహ్వాన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ యంయఫ్ గోపినాథ్, టి.వేణు ప్రతినిధులకు ఆహ్వానం పలుకుతూ ప్రసంగించారు. దేశంలోని నలుమూలల నుంచి హాజరైన రైతుకూలీ సంఘాలు సభలో సంఘిబావ ప్రసంగాలు చేశారు. తమిళనాడుకు చెందిన పీజెంట్ లిబరేషన్ ఫ్రంట్ నేత సెల్వరాజ్ మాట్లాడుతూ మనందరి ఉమ్మడి శతృవు అయిన కార్పోరేట్, సెప్రాన్ ఫాసిజం కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఓరిస్సా గిరిజన రైతు సలహాదారు విజయ్ ఉపాద్యాయ మాట్లాడుతూ కార్పోరేట్ శక్తులు గిరిజన పంచాయతీలకు ఉన్న పీసా చట్టాలను కూడా కాలరాచి దోపిడీ కి పాల్పడుతున్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్ కిసాన్ ఏక్తా రైతు నాయకుడు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి కొందరు ఆశ్రిత పెట్టబడీ దారులను వ్యవసాయ రంగం పై దోపిడీ కి ఉసిగొల్పుతుందని అన్నారు.ఏఐకేయుయస్ నాయకుడు కెచ్చెల రంగయ్య, ఏఐకేయంయస్ జాతీయ ప్రధాన కార్యదర్శి అశీస్ మిట్టల్, ఉపాధ్యక్షులు నిర్భయ సింగ్, జెవి చలపతిరావు, కార్యదర్శి బాలచంద్ర షడంగి, సుశాంత్ ఝ, రవీంద్ర సింగ్ భాటియా, జితేంద్ర సింగ్, టీజర్, జలంధర్ సింగ్, శంభూప్రసాద్ సింగ్, సుధాకర్, వి.కోటేశ్వరరావు,చిట్టిపాటి వెంకటేశ్వర్లు, తేజ్ జీత్ చౌదరి, మామిడాల బిక్షపతి, దుర్గా ప్రసాద్,గాదె దివాకర్, పిఓడబ్ల్యు జాతీయ సమన్వయ కర్త గాదె ఝాన్సీ, ఐయఫ్ టియు జాతీయ కార్యదర్శి టి.శ్రీనివాస్,పిడియస్ యు జాతీయ సమన్వయ కర్త మహేష్ తదితరులు ప్రారంభ సభలో ప్రసంగించారు. ఏఐకెయంయస్ నాల్గవ జాతీయ మహాసభలు ప్రారంభ సూచికగా ఏఐకేయంయస్ జాతీయ పతాకాన్ని తొలుత ఆసంస్థ జాతీయ అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య ఆవిష్కరణ చేశారు.మహాసభల ప్రారంభం కు ముందు వివిధ రాష్ట్రాల కళాకారులు తమ పాటలతో అలరించారు.ఓంగోలు అరుణోదయ కళాకారులు ప్రదర్శించిన ఆజాదీ నృత్యం సభికులను ఆకట్టుకుంది.మంగళవారం ఇక్కడ ప్రారంభం అయిన మహాసభల్లో దేశంలోని 16 రాష్ట్రల నుండి 450 మంది ఏఐకేయంయస్ ప్రతినిధులు పాల్గొంటున్నారు.వివిధ రాష్ట్రల రైతుకూలీ ఉద్యమాలు, ఏఐకేయంయస్ భవిష్యత్తు కార్యాచరణ పై ప్రతినిధులు రెండు రోజుల సమావేశాల్లో చర్చిస్తారు.

# అభివృద్దే లక్షంగా ముందుకు సాగుతున్నా

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**చండూరు క్రైమ్ మిర్రర్:** మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చండూరు మండలం జోగుగూడెంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి మంగళవారం ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను పలువురు ఆయనను కలవడానికి రాగ వారితో మాట్లాడి సాధక బాధలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం



**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో అనధికార నిర్మాణాలపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు మూడు జోన్లలో సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను ముమ్మరం చేశాయి. నేటి ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లో భాగంగా ల15 అనధికార నిర్మాణాలను గుర్తించి, 15 కూల్చివేతలు చేపట్టగా, 2 నోటీసులు జారీ చేశారు.జోన్ల వారీగా కూల్చివేతల వివరాలు... శేరిలింగంపల్లి జోన్ 5, కూకట్‌పల్లి జోన్ 4,కుత్బుల్లాపూర్ జోన్: 6 మూడు జోన్లలోనూ అనధికార నిర్మాణాల గుర్తింపు నుంచి తదుపరి చర్యల వరకు క్షేత్రస్థాయిలో ఎన్‌ఫోర్స్‌మెంట్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. గుర్తించిన ప్రతి కేసును నిర్దేశిత విధానం మరియు అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలకు తీసుకెళ్తున్నారు. ప్రతి గుర్తించిన కేసుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, సకాలంలో తదుపరి చర్యలు చేపట్టాలని సీఎంసీ కమిషనర్ సంబంధిత బృందాలను ఆదేశించారు. అనధికార నిర్మాణాలను నియంత్రించేందుకు సీఎంసీ పరిధిలో సమన్వయంతో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు కొనసాగనున్నాయి.

## మాజీ కార్పొరేటర్ మల్లీదు వెంకటేశ్వర్లును పరామర్శించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం నగరంలోని స్థంభాద్రి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ కార్పొరేటర్ మల్లీదు వెంకటేశ్వర్లు గారిని ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ గారు ఈరోజు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం అదే ఆసుపత్రిలో డయాలసిస్ చికిత్స పొందుతున్న మాజీ డి సి సి అధ్యక్షులు సోమ్లా నాయక్ గారిని కూడా పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయల నాగేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎంబీబీఎస్ సీటు సాధించిన సరితకు గోలి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక భరోసా

### వైద్య విద్యకు రూ.10 వేల ఆర్థిక సహాయం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ):** గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని గుద్దటి సరిత ఎంబీబీఎస్ సీటు సాధించి వైద్య విద్యలో ప్రవేశం పొందిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా మంగళవారం సరితతో పాటు ఆమె తల్లి అలివేల దంపతులను శాలువాలతో సన్మానించి, ఉన్నత విద్యను కొనసాగించేందుకు రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందించారు..వెల్దండ మండల కేంద్రానికి చెందిన గుద్దటి శేఖర్--అలివేల దంపతుల కుమార్తె సరిత పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల గోలి శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సరిత భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవలందించాలని ఆయన కోరారు. విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని గోలి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల మాజీ




ఎంపీపీ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, మాజీ అధ్యక్షులు జోగయ్య, జిల్లా నాయకులు, మాజీ ఎంపీటీసీ నాగులు నాయక్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్, మాజీ సర్పంచ్ అంజి నాయక్, వెల్దండ మండల బీసీ సెల్ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచ్ నర్సింహా, ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగయ్య, ఉపసర్పంచ్ రాజు, సీనియర్ నాయకులు ప్రసాద్, వెంకటయ్య, పోలె అశోక్, వార్డు సభ్యులు సునీత ఆనంద్, కుమార్, నర్సింహా, మహేష్, బర్కం గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింగంపల్లికి అనుకూల సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించాలి

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి గ్రామ సర్పంచ్ సనమోని సత్యం వినతి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (ఆమనగల్లు):** ఆమనగల్లు మండలంలోని సింగంపల్లి గ్రామానికి ప్రజలకు అనుకూలమైన సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం గ్రామ సర్పంచ్ సనమోని సత్యం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సింగంపల్లి గ్రామానికి ప్రస్తుతం ఒక బస్సు సౌకర్యం ఉన్నప్పటికీ, దాని సమయాలు గ్రామ ప్రజలకు, విద్యార్థులకు, మహిళలకు అనుకూలంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ తెలిపారు. ప్రస్తుతం రాత్రి సుమారు 10 గంటలకు గ్రామానికి చేరుకుని, ఉదయం 5 గంటలకు తిరిగి వెళ్లే విధంగా బస్సు నడుస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు ఇతర అవసరాల కోసం ఉదయం, సాయంత్రం సమయాల్లో ప్రయాణించాల్సి ఉంటుందని, అందువల్ల ఉదయం 8 నుంచి 9 గంటల మధ్య, సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్య బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే మాల్ నుంచి ఆమనగల్లు వైపు వచ్చే బస్సు సింగంపల్లి గ్రామ గేట్ మీదుగా వెళ్తున్నప్పటికీ, దానిని గ్రామంలోకి మళ్లిస్తే సుమారు రెండు కిలోమీటర్ల అదనపు



దూరం పెరుగుతుందని తెలిపారు. అందువల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సింగంపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, మహిళల ప్రయాణ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమస్యను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి అనుకూల సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సనమోని సత్యం ఎమ్మెల్యేను కోరారు.

## శోకసంద్రంలో ఉన్న కుటుంబాలకు భూపాల్ రెడ్డి పరామర్శ

### శ్రీకాంత్ గౌడ్, కుమార్ గౌడ్ కుటుంబాలను ఓదార్చిన ఆదర్శ్ రెడ్డి

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 29:** పటాన్‌చెరు నియోజకవర్గ మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ తండ్రి గడీల కుమార్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డితో కలిసి ఇస్నాపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుమార్ గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కుమార్ గౌడ్ నివాసానికి వెళ్లి ఇటీవల మృతి చెందిన ఆయన తండ్రి గడీల ఈశ్వరయ్య గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెరాజ్ ఖాన్, శ్రీకాంత్ యాదవ్, ఇస్నాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు వెంకటేష్, అంజనేయులు, కో-ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, ముత్తంగి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రామకృష్ణ, నాయకులు సంపత్, బండ రాజు, జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లెక్కలు అడిగితే దాడికి యత్నమా?




## ప్రాణాపాయ స్థితిలోనూ సురక్షిత ప్రసవం.. తల్లీబిడ్డను కాపాడిన యశోదా వైద్యులు

**కోదాడ సెప్టెంబర్ 29 ( క్రైమ్ మిర్రర్):** కోదాడ : తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యలు, పల్మనరీ హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న 37 ఏళ్ల గర్భిణికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా ప్రసవం నిర్వహించారు.మంగళవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జోష్ణ మాట్లాడారు. చిన్ననాటి నుంచి పోలియోతో పాటు కైఫోస్కోలియోసిస్, రిస్ట్రిక్టివ్ లంగ్ డిసీజ్, టైప్-2 రెస్పిరేటరీ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్న ఆమె 34 వారాల 4 రోజుల గర్భంతో తీవ్రమైన శ్వాస సమస్యతో ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఐసీయూలో ఉంచి బి ఐ పి ఏ పి శ్వాస సహాయం అందిస్తూ నిరంతరం పర్యవేక్షించారు. పల్మనాలజీ, కార్డియాలజీ, గైనకాలజీ, అనస్థీషియా, నియోనాటాలజీ నిపుణుల సమన్వయంతో చికిత్స అందించి రీజినల్ అనస్థీషియాతో సిజేరియన్ నిర్వహించారు. 2.2 కిలోల బరువున్న మగ శిశువు సురక్షితంగా జన్మించాడు. ప్రసవం అనంతరం తల్లికి ఐసీయూ లో బి ఐ పి ఏ పి కొనసాగించి ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత డిశ్చార్జి చేశారు. క్లిష్టమైన హైరిస్క్ గర్భధారణను బహుళ విభాగాల వైద్యుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు రామకృష్ణ, యుగంధర్ బట్టు మేనేజింగ్ డైరెక్టర్ వాసు కిరణ్ రెడ్డి, వెంకటరత్నాకర్ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే కసిరెడ్డి పరామర్శ

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి(తలకొండపల్లి):** మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జుట్టు తిరుపతి ముదిరాజ్ నివాసానికి వెళ్ళారు. ఈ సందర్భంగా ఇటీవల అనారోగ్యానికి గురై స్టంట్ వేయించుకున్న తిరుపతి ముదిరాజ్ భార్య పద్మమ్మను ఎమ్మెల్యే ఆప్యాయంగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షేమాలను తెలుసుకున్న ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. అనంతరం గ్రామంలోని స్థానిక సమస్యలు, మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం తదితర అంశాలపై నాయకులతో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి భరోసా ఇచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తుంచుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**మర్రిగూడ (క్రైమ్ మిర్రర్):** గ్రామపంచాయతీ అభివృద్ధి.. ప్రజల డబ్బుతో నడిచే వ్యవస్థ.. ప్రజల అవసరాల కోసం విడుదలయ్యే ప్రభుత్వ నిధులు.. ఆ నిధులకు సంబంధించిన లెక్కలు అడగడం ప్రజాస్వామ్యంలో తప్పా? ఈ అంశంపై కొండూరు గ్రామపంచాయతీలో తీవ్ర గందరగోళం చోటుచేసుకున్నట్లు, తాజా పరిణామాలు ఇప్పుడు ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. గ్రామపంచాయతీ నిధుల వినియోగంపై నాలుగో వార్డు సభ్యుడు, నవీన్ ప్రశ్నించడంతో సర్పంచ్ సీతారాం నాయక్‌తో వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం. పంచాయతీ నిధులను అడ్డగోలుగా డ్రా చేస్తున్నారని, జరిగిన పనులకు సంబంధించిన ఖర్చులు, బిల్లులు, లెక్కలు ప్రజలకు వెల్లడించాలని నవీన్ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. అయితే ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన చోట పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని, సర్పంచ్ దురుసుగా ప్రవర్తించడంతో పాటు, దాడికి ప్రయత్నించినట్లు వార్డు సభ్యుడు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో, ఈ వ్యవహారం గ్రామం దాటి బయటకు వచ్చింది. వీడియోలో వినిపిస్తున్న మాటలు, కనిపిస్తున్న వాగ్వాదం, సర్పంచ్ వ్యవహరించిన తీరుపై స్థానికంగా చర్చ జరుగుతోంది. ఒక గ్రామపంచాయతీకి ప్రథమ పౌరుడిగా వ్యవహరించాల్సిన ప్రజా ప్రతినిధి ప్రశ్నలకు ఎలా స్పందించాలి? ప్రశ్నించిన ప్రజా ప్రతినిధిపై ఆగ్రహం వ్యక్తం చేయడమే సమాధానమా? 'పీకుతవా' అంటూ దురుసుగా మాట్లాడాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? అన్న ప్రశ్నలు ఇప్పుడు గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి. ఇక్కడ అసలు సమస్య కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన వాగ్వాదం కాదు. ఇది గ్రామపంచాయతీ నిధుల పారదర్శకతకు సంబంధించిన అంశం? అయితే అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ నిధులు ప్రజల కోసం విడుదలవుతాయి. వాటి వినియోగానికి సంబంధించిన రికార్డులు, తీర్మాణాలు, పనుల వివరాలు, బిల్లులు, చెల్లింపులు వంటి అంశాలు నిబంధనల ప్రకారం పరిశీలించదగినవే. అలాంటప్పుడు లెక్కలు అడిగిన వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేయడం ఎందుకు? లెక్కలు సక్రమంగా ఉంటే వాటిని చూపించడానికి ఇబ్బంది ఏమిటి? అన్నది గ్రామస్తుల ప్రశ్న. మరోవైపు పంచాయతీ నిధుల దుర్వినియోగంపై తీవ్రమైన ఆరోపణలు చేస్తున్న వార్డు సభ్యుడు నవీన్.. జరిగిన పనులకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు. మేజర్ గ్రామ పంచాయతీలతో పోటీపడి, పనులు జరగకుండానే బిల్లులు సృష్టించి నిధులు డ్రా చేసినట్లు, తనకు అనుమానాలు ఉన్నాయని ఆయన ఆరోపిస్తున్నారు. ఇప్పటికే లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు డ్రా చేసినట్లు పేర్కొంటూ, వాటి వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇవి ఆరోపణలు మాత్రమేనా? లేక రికార్డుల్లోనూ వాటికి ఆధారాలు ఉన్నాయా? అన్నది తేలాల్సి ఉంది. నిజంగా పనులు జరిగాయా? జరిగితే వాటి అంచనా వ్యయం ఎంత? ఎవరు పనులు చేశారు? పనుల కొలతలు నమోదు చేశారా? బిల్లులు ఎప్పుడు చెల్లించారు? ఏ ఖాతాలకు నిధులు వెళ్లాయి? గ్రామపంచాయతీ తీర్మానాలు ఉన్నాయా? పనుల ఫోటోలు, మస్టర్‌లు, ఓచర్లు, కొలతల పుస్తకాలు, చెల్లింపు వివరాలు అందుబాటులో ఉన్నాయా? ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. లెక్కలు అడిగిన వార్డు సభ్యుడిపై దాడికి ప్రయత్నం చెయ్యడం సరికాదని పలువురు అంటున్నారు? పైగా కేసు పెడతానంటూ హెచ్చరిస్తూ, బూతులు తిట్టడంతో సర్పంచ్ తీరుపై



ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు. వీడియోలో కనిపిస్తున్న దృశ్యాలు, వినిపిస్తున్న మాటలు వాస్తవ పరిస్థితులకు ఎంతవరకు అద్దం పడుతున్నాయో, సంబంధిత అధికారులు పరిశీలించాలని మండల ప్రజలు కోరుతున్నారు. అవసరమైతే వీడియోను కూడా ఆధారంగా తీసుకొని, పూర్తి స్థాయిలో విచారణ జరపాల్సిన అవసరం ఉంది. ప్రజా ప్రతినిధుల మధ్య విభేదాలు వ్యక్తిగత స్థాయికి పరిమితమైతే అది వేరే విషయం. కానీ ఆ వివాదం గ్రామపంచాయతీ నిధులు, ప్రభుత్వ సొమ్ము, ప్రజా ప్రయోజనాలు, అధికారిక రికార్డుల వరకు వెళ్తే మాత్రం, సంబంధిత శాఖలు మౌనంగా ఉండటం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### ప్రభుత్వ సొమ్ముకు లెక్కలు అడిగితే తప్పేంటి?

ప్రజలు ఎన్నుకున్న వార్డు సభ్యుడు నవీన్ పంచాయతీ వ్యవహారాలపై ప్రశ్నిస్తే, సమాధానం ఇవ్వడం ప్రజాస్వామ్య పద్ధతి. ప్రశ్నకు సమాధానం ఇవ్వాలి కానీ బదులుగా గొడవ, దురుసు ప్రవర్తన, బెదిరించడం సిగ్గు చేటని మండల ప్రజలు అంటున్నారు. సర్పంచ్‌పై చేస్తున్న నిధుల దుర్వినియోగ ఆరోపణలు, కేవలం రాజకీయ, వ్యక్తిగత విభేదాల కోణంలో కొట్టిపారేయకుండా రికార్డుల ఆధారంగా పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామస్తులు అడుగుతున్నది ఒక్కటే.. పంచాయతీ ఖాతాల్లో ఎంత డబ్బు వచ్చింది? ఎంత ఖర్చయింది? ఏ పనులకు ఖర్చయింది? ఆ పనులు వాస్తవంగా జరిగాయా? బిల్లులు ఎలా మంజూరయ్యాయి? అన్నది బహిరంగంగా స్పష్టం చేయాలంటున్నారు. నిధులు సక్రమంగా వినియోగించామని రికార్డులు చెబితే, ఆ విషయం అధికారిక విచారణలో తేలిపోతుంది. ఆరోపణల్లో వాస్తవం లేకపోతే అదే విచారణ ద్వారా స్పష్టమవుతుంది. ఒకవేళ నిధుల వినియోగంలో, నిబంధనలకు విరుద్ధమైన అంశాలు బయటపడితే బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే విచారణే ఈ వివాదానికి సరైన సమాధానం అంటున్నారు అనుభవజ్ఞులు.. నల్లగొండ జిల్లా కలెక్టర్, సంబంధిత పంచాయతీరాజ్ అధికారులు ఈ వ్యవహారాన్ని పరిశీలించి, కొండూరు గ్రామపంచాయతీకి సంబంధించిన నిధుల వినియోగంపై, సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. వీడియోలో నమోదైన వాగ్వాదం, దాడికి ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలు, బెదిరింపుల అంశాలపై కూడా వాస్తవాలను నిర్ధారించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల డబ్బుకు లెక్కలు అడిగినప్పుడు గొడవ ఎందుకు? లెక్కలు సక్రమంగా ఉంటే వాటిని బయటపెట్టడానికి భయం ఎందుకు? ఆరోపణలు నిజమైతే బాధ్యత ఎవరిది? అనే అంశాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## శిల్పారామం మాదాపూర్ లో గుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ - 2026 కు విశేష స్పందన




**క్రైమ్ మిర్రర్ మాదాపూర్:** శిల్పారామం మాదాపూర్ లో ఇండస్ట్రియల్ ఎక్స్టెన్షన్ కాటేజ్ ఇండెక్స్ (ఐ ఈ సీ) నిర్వహిస్తున్న లిగుజరాత్ హ్యాండీక్రాఫ్ట్స్ ఉత్సవ్ 2026 సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తోంది. షార్ట్స్ లో భాగంగా ఈరోజు సత్యభామ ఆర్ట్స్ అకాడమీకి చెందిన శ్రీమతి స్పందన రాణి శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా కళాకారులు పుష్పాంజలి, గంధము పూయరుగా, మూషిక వాహన, అన్నమాచార్య కీర్తన, భక్త రామదాసు కీర్తన, నారాయణ తీర్థుల తరంగం, శ్రీనివాస కళ్యాణం అంశాలను అద్భుతంగా ప్రదర్శించారు. కళాకారులూ సిరి వర్షిణి, యశస్వి, సహస్ర, మహతి, రిషిక, భవిత, లాశ్రీత, ఆశ్రిత, కవిత, సంధ్య, జ్వాలాముఖి తదితరులు తమ నృత్య ప్రదర్శనతో మెప్పించారు.

# కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం!

**100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి**

**అధికారులకు, కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాలు**

**కోదాడ, సెప్టెంబర్ 29 (క్రైమ్ మిర్రర్):** కోదాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలను తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తెలిపారు. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, నిర్మాణ పనులను వేగవంతం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని పేర్కొన్నారు.కోదాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మంగళవారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి పనుల పురోగతి, 100 పడకల ఆసుపత్రి నిర్మాణం, వైద్యులు, సిబ్బంది నియామకాలు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి నిర్వహణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోదాడలో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను,కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో వేగంతో పాటు నాణ్యతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి అవసరమైన వైద్యులు, వైద్య సిబ్బంది నియామకాల కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

**రూ.26 కోట్లతో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం**

కోదాడ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో తాను, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిసి కృషి చేసి 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.26 కోట్ల నిధులు మంజూరు చేయించామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ ఆసుపత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే కోదాడతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో కోదాడను మెడికల్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు. 100 పడకల ఆసుపత్రిని నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ (ఎన్ఏబీహెచ్) ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించాలని ఎమ్మెల్యే సూచించారు. ఆసుపత్రి నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని, రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రి



పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక నిర్వహణ బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు.

**వైద్య సేవల్లో నిర్లక్ష్యం సహించేది లేదు**

ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే కోరారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఆసుపత్రి నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. రోగులకు సకాలంలో వైద్య పరీక్షలు, చికిత్స అందించడంతో పాటు ఆసుపత్రిలోని అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెరిగేలా వైద్యులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. కోదాడ ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, ఆధునిక వైద్య సదుపాయాలతో రాష్ట్రంలోనే రోల్ మోడల్ ఆసుపత్రిగా నిలిపేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు.

**రేడియోగ్రాఫర్ కరుణాకర్ మృతికి సంతాపం**

సమావేశం ప్రారంభంలో గుండెపోటుతో సోమవారం మరణించిన ఆసుపత్రి రేడియోగ్రాఫర్ కరుణాకర్ మృతికి సంతాపంగా సభ్యులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ బాబు, డీసీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ దశరథ్, ఆర్డీవో సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, వైద్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కల ఉత్పత్తికి ప్రాధాన్యత

**నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 29:** జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించడంతో పాటు రైతులకు నాణ్యమైన మొక్కలు అందించేందుకు నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఆయిల్‌పామ్ సాగులో నాణ్యమైన మొక్కలు, శాస్త్రీయ పద్ధతుల్లో పెంపకం, సరైన నీటి యాజమాన్యం కీలకమని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు ఒక్కో ఆయిల్‌పామ్ మొక్కకు రూ.193 చొప్పున రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఝరాసంగం మండలం పోటిపల్లి గ్రామంలోని గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆయిల్‌పామ్ నర్సరీని కలెక్టర్ సందర్శించారు. మొక్కల పెంపకం, నిర్వహణ, నీటి యాజమాన్యం, నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. నర్సరీల్లో నిర్దేశిత ప్రమాణాలు పాటించేలా ఉద్యాన శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. రైతులకు ఆరోగ్యకరమైన, నాణ్యమైన మొక్కలు మాత్రమే అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం రైతు ఉత్పత్తిదారుల సంస్థ కార్యకలాపాలపై కలెక్టర్ సమీక్షించారు. రైతులు, ఎఫ్‌పీఓలను బలోపేతం చేయడంతో పాటు పంటల నిల్వ, మార్కెటింగ్ సౌకర్యాల అభివృద్ధికి ప్రభుత్వం ద్వారా రెండు ఎకరాల స్థలం సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ స్థలంలో కోల్డ్ స్టోరేజ్ వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందని



పేర్కొన్నారు. అధికారులు నర్సరీ వివరాలను కలెక్టర్‌కు వివరించారు. 60 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన నర్సరీలో సుమారు మూడు లక్షల ఆయిల్‌పామ్ మొక్కల ఉత్పత్తి సామర్థ్యం ఉందన్నారు. నర్సరీ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.35,36,154 సబ్సిడీ అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రైమరీ నర్సరీలో సుమారు 1.47 లక్షలు, సెకండరీ నర్సరీలో 2.70 లక్షల మొక్కలు ఉన్నట్లు వివరించారు. రైతులకు పంపిణీ చేసే సమయంలో మొక్కలు 10--12 నెలల వయస్సు, 1--1.2 మీటర్ల ఎత్తు, 20--25 సెం.మీ. కాండం చుట్టుకొలత, 10--12 ఆరోగ్యకరమైన ఆకులు కలిగి ఉండేలా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారులు పండారి, కె. సునీత, అదనపు వ్యవసాయ అధికారి వైద్యనాథ్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, కేవీకే శాస్త్రవేత్త శైలజ, గోద్రెజ్ అగ్రోవేట్ నర్సరీ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఏజీఎం ఈశ్వర్ రెడ్డి, హెచ్ఈఓ సతీష్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.



# పోషణ మాస కార్యక్రమము పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పందిరి గీతా రమేష్

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ పరిధిలో మొదటి అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత రమేష్ మాట్లాడుతూ పౌష్టికాహారం మీద తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను ప్రతినిత్యము మనం తీసుకున్న ఆహారములో ఉండాలని ఆకుకూరలు పండ్లు పాలు గుడ్లు మొలకెత్తిన గింజలు పల్లీలు కిషోర్ బాలికలను రక్తహీనత బారిన పడకుండా ప్రతినిత్యం ఆహార పదార్థాలు తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని మిషన్ వాత్సల్య 18 సంవత్సరాల ప్రొటెక్షన్ గా ఎలాంటి ఇబ్బంది కలిగిన 1098 హెల్ప్ లైన్ కు కాల్ చేయాలని బాల్య వివాహాలను చేసుకోకూడదని బాల్య వివాలు చేసుకునే ఎడల ఇబ్బందులకు గురి అవుతారని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కౌన్సిలర్లు దేశపాక లతా రాజేష్ గాలి యాదమ్మ లింగయ్య కో ఆప్షన్ నెంబర్స్ సాహెద ఇబ్రహీం ,బెల్లి సత్తయ్య జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ సుశీల , పోషణ అభియాన్ కోఆర్డినేటర్ సతీష్ ,బాలల హక్కుల పరిరక్షణ రాము ,అంగన్వాడి టీచర్లు దాడి అరుణ, అపర్ణ ,బుజ్జమ్మ ,కృష్ణవేణి, జ్యోతి ,శోభారాణి ,వరమ్మ అరుణ ,ఇందిరా ,లలిత, అంజమ్మ ,సరిత ,సునీత ,నాగమణి ,అలివేలుమంగ తదితరులు తల్లులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు

# పీఆర్సీ సాధనకు కృషి:ఎమ్మెల్సీ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మెరుగైన పీఆర్సీ సాధన కోసం తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి పేర్కొన్నారు. చిట్యాల పురపాలిక పరిధిలోని పిఎంశ్రీ



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం విచ్చేసిన ఆయనకు ప్రధానో పాధ్యాయులు బోడ సుశీల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సంక్షేమానికి పీఆర్టీయూ సంఘం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై బావసారూప్యత కలిగిన సంఘాలతో కలిసి ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురానున్నట్లు చెప్పారు.దేశ పునర్నిర్మాణంలో సర్కారు బడి పిల్లల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానో పాధ్యాయులు బోడ సుశీల, ఉపాధ్యాయులు చిలకరాజు శ్రీనివాస్, ఏ.పద్మజ,కోనం శ్రీనివాస్, సిహెచ్ ప్రసన్న, ఎండి.సాదిక్,ఎం.సౌమ్య,ఎస్.ప్రవీణ లు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కి పూల మొక్క ను బహూకరించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ సంఘం జిల్లా అధ్యక్షుడు కాలం నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి,కోమటిరెడ్డి నర్సింహారెడ్డి,మండల శాఖ అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్ రెడ్డి,కార్యదర్శి ఎలకరాజు ఆంజనేయులు పాల్గొన్నారు.